ప్రజాశక్తి
బుధవారం 19 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఆశాల ఘోష

- సమస్యలు పరిష్కరించాలని మచిలీపట్నం, విజయవాడల్లో ధర్నాలు
- అధికారులకు వినతిపత్రాలు అందజేత
- పని భారంతో ఆశాలు మృత్యువాత : ధనలక్ష్మి

విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగిన కార్యక్రమంలో నినదిస్తున్న ఆశ కార్యకర్తలు

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న ఆశాలు

ప్రజాశక్తి-విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం విజయవాడ ధర్నా చౌక్, కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని, రూ.26 వేలు వేతనం ఇవ్వాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాకు ఎన్‌టిఆర్ జిల్లా నుంచి పెద్దఎత్తున ఆశ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లపై రోజురోజుకు పని భారం పెరిగిపోతోందని, దీనిని భరించలేక రాష్ట్రంలో ఇటీవల కాలంలో 15 మంది గుండెపోటుతో మృత్యువాతపడ్డారని తెలిపారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారని, నాసిరకం ఫోన్లు ఇచ్చి ఆన్‌లైన్ వర్క్ చేయాల్సిందేనని అధికారులు బెదిరించడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వమే రికార్డు బుక్స్ ఇవ్వాల్సి ఉండగా, ఆశా వర్కర్లతోనే కొనిపిస్తున్నారని విమర్శించారు. ఆశా వర్కర్లకు ఆనారోగ్య సమస్యలు వస్తే సెలవులు ఇవ్వడం లేదన్నారు. పని భారం పెరుగుతుందన్నారు. ఆశా వర్కర్లకు ఇచ్చే రూ. పది వేలు గౌరవ వేతనం కూడా రెండు సార్లుగా ఇస్తున్నారని, ఈ వేతనాన్ని తక్షణమే ప్రభుత్వం రూ.26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో సంక్షేమ పథకాలకు (మిగతా 6లో)

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

జగనన్న తోడుతో ఆర్థిక భరోసా

- కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఏడో విడత ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ

చిరు వ్యాపారస్తులు, సాంప్రదాయ చేతివృత్తిదారులకు జగనన్న తోడు పథకం ఆర్థిక భరోసా కల్పిస్తుందని కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు అన్నారు. మంగళవారం జగనన్న తోడు ఏడో విడత కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిలతో కలిసి కలెక్టర్ డిల్లీరావు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో 17,328 మందికి రూ.32,51,086 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉన్నప్పటికి జాబితాలో పేర్లు నమోదు కాని వారు గ్రామ, వార్డు వాలంటీర్లను సంప్రదించి సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వ్యాపారస్తులు తీసుకున్న ఆర్థిక సాయాన్ని సకాలంలో బ్యాంకులకు తిరిగి చెల్లించి మరింత ఆర్థిక సహాయాన్ని పొందాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోజువారీ పెట్టుబడి ఖర్చులకు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ వడ్డీలేని రుణాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, డిఆర్‌డిఎ పిడి కె. శ్రీనివాస్, కార్పొరేషన్ల చైర్మన్లు టి.శ్రీకాంత్, అడపా శేషగిరి, మనోజ్ కొఠారి, గీతాంజలిదేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, వక్ఫ్‌బోర్డు చైర్మన్ గౌస్ మొహంతి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ శకుంతల పాల్గొన్నారు.

జగనన్న తోడు ఆర్థిక సాయం ఏడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య , జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కింద జిల్లాలో ఏడో విడత 17,716 మంది లబ్ధిదారులకు రూ.19.08 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య మాట్లాడుతూ తోపుడు బండ్లు, బడ్డీ కోట్లు ద్వారా చిరు వ్యాపారాలు చేసుకుని జీవించే పేదలు రోజువారి వడ్డీల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం రూ.10 వేలు బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ, ఆర్డీవో ఐ కిషోర్, డి ఆర్‌డిఎ పీడీ పిఎస్‌ఆర్ ప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తోట నాగమునెమ్మ పాల్గొన్నారు.

నేడు ఇంటర్ బోర్డు కార్యాలయం వద్ద నిరసన

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు

టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో సమరం

ప్రజాశక్తి-గుడివాడ: ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు నేటికీ పాఠ్యపుస్తకాలు అందజేయకపోవడాన్ని నిరసిస్తూ 19వ తేదీన బుధవారం విజయవాడలోని ఇంటర్ బోర్డు కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసనకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పోలీసులు ఎస్ఎఫ్ఐ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరంతో పాటు మరికొంత మంది నేతలను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వెళుతున్న నాయకులపై కేసులు పెట్టి బెదిరిస్తుండటాన్ని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.

కెడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్‌గా పద్మావతి

పిఎసిఎస్‌ల త్రిసభ్య కమిటీ పదవీ కాలం పొడిగింపునకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు

తాతినేని పద్మావతి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు(కెడిసిసి) చైర్‌పర్సన్‌గా సీనియర్ వైసిపి నాయకులు తాతినేని పద్మావతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆరు నెలల పాటు అంటే వచ్చే ఏడాది జనవరి 17వ తేదీ వరకు ఆమె కొనసాగనున్నారు. ఇప్పటివరకు కెడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్‌గా జగ్గయ్యపేటకు చెందిన తన్నీరు నాగేశ్వరరావు కొనసాగారు. ఆయన స్థానంలో తాతినేని పద్మావతిని నియమించారు. నామినేటెడ్ పాలకవర్గంలో ఏడుగురు డైరెక్టర్లు ఉన్నారు. ఆరుగురు డైరెక్టర్ల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించారు. ఒకరిని తొలగించి కొత్తవారిని నియమించారు. పెడన నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు నల్లమోతు కోటిసూర్యప్రకాశరావు స్థానంలో అదే నియోజకవర్గంలోని గూడూరుకు చెందిన తలుపుల వెంకట కృష్ణారావును డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

త్రిసభ్య కమిటీ పదవీకాలం పొడిగింపునకు ప్రతిపాదనలు

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 425 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పిఎసిఎస్) ఉన్నాయి. జిల్లా పునర్విభజన తర్వాత కృష్ణాజిల్లాలో 213 మిగిలాయి. ఈ సంఘాలకు 2018లో ఎన్నికలు జరగాలి. గత ప్రభుత్వం 2019లో పాత పాలకవర్గాల గడువును పొడిగించారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాలకవర్గాన్ని తొలగించి (మిగతా 6లో)

'ఇది మేలు చేసే ప్రభుత్వం'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఇంటికి మేలు చేకూరుతుందని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగేళ్లలో కోట్లాది రూపాయలు లబ్ధిదారులకు చేకూరిందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భాను అన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని తక్కెళ్ళపాడు, పట్టణంలోని 7వ సచివాలయం (15,18 వార్డులు) 15వ సచివాలయం (7 వార్డు పార్టు 8వార్డు)లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు, నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కండేయ బజార్‌లో జరిగిన సురక్ష కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ తొర్రగుంటపాలెంకి దగ్గరలోనే 2.50 కోట్ల రూపాయ లతో టిటిడి కళ్యాణమండపం ఏర్పాటు చేయడం జరుగుతుందని, 90 లక్షల రూపాయలతో ఇక్కడే ఒక అర్బన్ సెంటర్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14 కోట్ల రూపాయ లతో ఫోర్ లైన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, డైరెక్టర్ గోలి రామేశ్వరి శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకే 'సురక్ష'

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రుద్రవరం గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా గ్రామ, వార్డ్ సచివాల యాల నోడల్ అధికారి కే.అను రాధ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల అవసరాలు తీర్చడానికి, సమస్యల పరిష్కారం చేయడానికి సచివాలయాలు చక్కగా పని చేస్తున్నాయి అని, ముఖ్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం లాంటి కార్యక్రమాలు ఎంతో కాలంగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారం చేయడానికి, ప్రజలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తమకు కావలసిన ధవ పత్రాలు పొందొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.వై. విష్ణు ప్రసాద్, సర్పంచ్ జే.చాందీ, ఉపసర్పంచ్ బీ.కష్ణారెడ్డి, ఎంపీ టీసీ సభ్యులు పార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి కంచికచర్ల : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ కాలనీలో గల సచివాలయంలో లబ్దిదారులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ యార్డును తరలించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో విలియం పేటకు, పాలేరు వాగుకి ఆనుకొని ఉన్న మున్సిపల్ వారి ఓపెన్ యార్డును తరలించాలని కోరుతూ సిపిఐ ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగా జనావాసాలకు ఊరికి దూరంగా ప్రభుత్వ సర్వే నెంబర్ 389 సబ్ డివిజన్‌లో సుమారు 11 ఎకరాల 35 సెంట్ల ఖాళీ భూమి డంపింగ్ యార్డ్‌కి అనువుగా ఉంటుందని ఈ స్థలాన్ని సిపిఐ బృందం మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యన్.టి.ఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ని విలియంపేటని ఆనుకొని ఉన్న దానిని ఊరికి దూరంగా ఉన్న సర్వే నెంబర్ 389 సబ్ డివి జన్‌లో గల సుమారు 11 ఎకరాల ప్రభుత్వ భూమిని మున్సిపల్ డంపింగ్ యార్డ్‌గా కేటాయించాలనిమున్సిపల్‌అధికారులకువారు సూచించారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి,మైలవరం : మండలంలోని పొందుగల, అనంతపురం గ్రామాలలో రూ. 10 లక్షల మండల పరిషత్ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి, సర్పంచ్ జి.కోటమ్మతో కలిసి పనులు ప్రారంభించారు. గతంలో పొందుగల, అనంతవరం గ్రామాల్లో డ్రైనేజీలు లేకపోవటంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడేవారు. ప్రజల అవస్థలను, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వైసీపీ నాయకులు ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన వసంత మండల పరిషత్ నిధుల ద్వారా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఆటో కార్మికుల సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి : కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక పిఎన్ బస్టాండ్ ఏరియా ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహాసభ గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగింది.

32 మందితో కొత్త కమిటీ ఏర్పడగా, నూతన అధ్యక్ష, కార్యదర్శు లుగా ఎన్ రాఘవ, బి పైడి రాజులు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులు గా వాజా వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బి శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా విజ్జి చిన్నారావు, ఆర్ గంగాధర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా విజ్జి భాస్కరరావు, ఎ బాబూరజాక్, గండివాసు, నారగం అంజయ్య, పి రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఎస్ అనిల్, కె కనకారావు, త్రివేది వెంకన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికల్ చట్టం వల్ల ఆటో రంగం కుదేలయిందని పేర్కొన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఆటో కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. నిత్యం పోలీసు, ఆర్‌టిఒ అధికారుల వేధింపులు ఎక్కువయ్యా యని అన్నారు. అలాగే భారంగా తయారయిన ఆటో కార్మికులపై ఇ-చలానాలను అధికారులు నిలుపుదల చేయాలన్నారు. ఆటో కార్మిక రంగం నానాటికి దిగజారి పోతూ, కుటుంబాలు గడవటమే కష్టంగా ఉందన్నారు. జీఓ నెంబర్ 21 పేరుతో ఆటో కార్మికులను పోలీసులు, ఆర్టీఒ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో రూ.పది వేలు ఇస్తున్నామం టుందని, ఎంత మందికి రూ.పది వేలు ఇస్తున్నారని ప్రశ్నించారు. పోలీసు, ఆర్‌టిఒ అధికారులు వేస్తున్న ఫైన్‌లు రూ.25 వేలు, ప్రభుత్వం ఇచ్చేది రూ.10 వేలు అని అన్నారు. ట్రాఫిక్ సిఐ మహీధర్ మాట్లాడుతూ...డ్రక్ అండ్ డ్రైవ్ కోర్టు తీర్పు ప్రకారం రూ. పది వేలు జరిమానా విధించాల్సి ఉన్నందున ఆటో డ్రైవర్లంతా అప్రమత్తంగా ఉండి బాధ్యతగా ప్రయాణికులను బాధ్యతతో గమ్యానికిచేర్చాలని, ఎమర్జెన్సీ సర్వీసులకు దారి ఇవ్వాలని, ఈ విధంగా పోలీసులకు సహకరించాలని కోరారు. ఆర్‌టిఒ విజయసారథి మాట్లాడుతూ...గతంలో కంటే ఇప్పుడు ఆర్‌టిఎ కేసులు తగ్గాయన్నారు. లైసెన్స్‌లు లేని వారికి మెగా లైసెన్స్ మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సభలో సిఐటియు తూర్పు నగర కార్యదర్శి ఎన్ కోటబాబు, ఆటో యూనియన్ నగర కార్యదర్శి బి.రూబెన్ కుమార్, నాయకులు పి.కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలకు వైసిపి ప్రభుత్వంతో మేలు : అరుణ్‌కుమార్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని 13,14వ సచివాలయంలో, మండలంలో కేత వీరుని పాడు, పల్లగిరి గ్రామాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులో అర్హులకు సర్టిఫికెట్లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చూసుకోవాలి. అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వాలు లబ్ధి కోల్పోకూడదనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాలను ఏర్పాటు చేసి జల్లెడ పట్టి మరి అర్హులకు వైయస్ జగన్ మేలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్లు , పట్టణ పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ కోసం భూమి కేటాయింపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆయిల్ ఫామ్ కోసం గోద్రెజ్ ఆగ్రోవెట్‌కు భూమి కేటాయించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగును విస్తరించ డానికి, ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కంపెనీ విస్తరించే క్రమంలో స్థలం కేటాయించినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కంపెనీకి 47వేల ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్అగ్రికల్చరల్ అండ్ కో ఆపరేషన్ సంస్థ ఆధ్వర్యం లో ఈకేటాయింపు జరిగిం దన్నారు.

వక్ఫ్ ఆస్తులు, మైనార్టీ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వక్ఫ్ ఆస్తులు, మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ మంత్రి అంజద్ భాషాకు వినతిపత్రం అందచేసినట్లు ముస్లిం రైట్స్ అండ్ వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నూరుద్దీన్ తెలిపారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూరుద్దీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వక్ఫ్‌బోర్డులో అనేక అక్రమాలు జరిగాయని వాటని పరిష్కరించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. అవినీతి అక్రమాలు చేసిన వారిని వక్ఫ్‌బోర్డులో అవకావం ఇవ్వకుండా చూడాలని కోరినట్లు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

'వైసీపీది పేదల ప్రభుత్వం'

ప్రజాశక్తి - మైలవరం : వైసీపీది పేదల ప్రభుత్వమని ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైతుబజారులో ప్రభుత్వం టమాటా కేజీ రూ.50 లకే సబ్సిడీపై సరఫరా చేయగా విక్రయాలను చైర్మన్ సత్యనారాయణరెడ్డి జెడ్పిటిసి సర్నాల తిరుపతిరావు, వైసీపీ మండల అధ్యక్షుడు గన్నెపుడు వెంకట్రావులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ

పెరిగిన ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. శాసన సభ్యులు వసంత వెంకట కష్ణప్రసాద్ చూపిన చొరవ కారణంగానే రైతుబజారులో సబ్సిడీపై రూ.కేజీ 50లకే వినియోగ దారు లకు విక్రయాలు చేస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి సిబ్బంది, రైతు బజారు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి గెలుపే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి ఎ.కొండూరు తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శావల దేవదత్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఎ.కొండూరు అడ్డరోడ్డు సమీపంలోని పాలేటి నాగేశ్వర రావు మ్యాంగో మార్కెట్ యార్డ్ లో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి అధ్యక్షతన బూత్ కన్వీనర్లు, నాయకులు ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటుచేసి ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లోదేవదత్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కషి చేయాలన్నారు. మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ

అధికారంలోకి వస్తే ప్రతి కుటుం బానికి సంవత్సరానికి ఒక లక్షా ఇరవై రెండు వేల ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి అనుకూల పవనాలు వీస్తున్నాయని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్,మండల టిడిపి అధ్యక్షుడు కష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, తిరువూరు నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి బలుమూరి నాగపద్మ, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, అజ్మీర ప్రసాద్ నాయక్, మాజీ ఎంపీటీసీ చిట్టిపోతుల మురళీకష్ణ, దుర్గారావు, ఏలియాబాబు, షేక్ రజాక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటేలో బంగారు పతకాలు

ప్రజాశక్తి- నందిగామ : జాతీయ స్థాయి కరాటీ పోటీలలో నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ విధ్యార్ధులు బంగారు పతకాలు సాధించారు. రాజమండ్రిలో గల పేపర్ మిల్ వద్ద గల ఆడిటోరియంలో జరిగిన జాతీయ స్థాయి కుంఫూ కరాటే సీనియర్స్ కటాఫ్ విభాగంలో జరిగిన పోటీలలో నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ విద్యార్ధులు మహంకాళి ప్రణవ్, మహంకాళి ప్రణీత్ ఉత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్ధుల ను ఏజియం.హరీష్, ఆర్ఐ. పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, బేగం, భవాని, న్యూ - చైనీస్ కుంఫూ కరాటీ మాస్టర్ నరసింహారావు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - నందిగామ : డూలాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామలోఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుకు నందిగామ, చుట్టుప్రక్కల గ్రామాల వారు స్త్రీ, పురుషులు, గర్భిణులు అనేక మంది పాల్గొన్నారు. వీరికి అమెరికా నుండి వచ్చిన వైద్యులు మణి ఆనంద్. పగిడిపల్లి డా. తామస్, డా.హార్లిన్ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో షుగరు, బిపి, ఇసిజి మొదలగు పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా గర్భిణి స్త్రీలకు ముందులు, న్యూట్రిషియన్ కిట్లు షుమారుగా 1500 రూపాయలు విలువ చేసేవి అందించారు. ఈ ఉచిత మెడికల్ నిర్వహించిన డా. పగిడిపల్లి దేవసహాయము, రత్నవినోద్, కుటుంబ సభ్యుల ను, ట్రస్టు సభ్యులను పలువురు అభినం దించారు. వీరు గతంలో కూడా డూలాస్ ట్రస్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అందించిన విశేష సేవలను కొనియాడారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్లను, డా. పగిడిపల్లి మణి ఆనంద్ ని, డా. థామస్ ని, డా. హార్లిన్‌ని సాదరంగా సత్కరించారు.

అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ డివిజన్ 58వ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లిన అవినాష్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందితున్న సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏదైనా డివిజన్‌లో ఆపార్టీ అభ్యర్థి ఓడిపోతే ఇక ఆ డివిజన్ గురుంచి పట్టించుకునేవారు కాదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై టమాటా, కందిపప్పు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : టమాటా, కందిపప్పు ధరలు భారీగా పెరగటం తో సామాన్య ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి తెలిపారు. స్థానిక రైతు బజార్లో రాయితీపై కిలో టమాటా రూ. 50లకు, కందిపప్పు రూ. 125లకు విక్రయాలను మంగళవారం ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గాసాని, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నాగనబోయిన బాల మధురశ్రీతో కలిసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజనీకుమారి మాట్లాడుతూ... బహిరంగా మార్కెట్లో టమాటా కిలో రూ. 120 ధర పలుకుతుండగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబజార్లలో రూ.50లకే విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థానిక రైతుబజార్లో రాయితీపై రెండున్నర టన్నుల టమాటా ప్రజలకు విక్రయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో టమాట సరఫరాను మరింత పెంచనున్నట్లు చెప్పారు. రాయితీపై కందిపప్పు రూ. 125 లకు, నాణ్యమైన బియ్యం పది కిలోల చొప్పున ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు రామ వరప్పాడు, నున్న, తేలప్రోలులో వచ్చే దసరా నాటికి రైతు బజార్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

గన్నవరం రైతుబజార్లో వాహనాల పార్కింగ్కు మెరక పనులు: గన్నవరం మార్కెట్ యార్డులో మరమ్మతులు, బాపులపాడు సీసీ రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాయితీపై అందజేస్తున్న టమాటాలు. కందిపప్పును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనగాని రవి. కోరారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు. సర్పంచి నిడమర్తి సౌజన్య- ఏఎంసీ డైరెక్టర్లు మోటమర్రి శేఖర్, అవుటపల్లి రోజారాణి, మాజీ డైరెక్టర్ సూరెడ్డి మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల నుంచి సమస్యలు వింటున్న వర్ల కుమార్‌రాజా

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల : రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని అలీ నాకిపాలెంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే మైనార్టీలకు అనేక పథకాలు అమల య్యాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబ్బా సాలి, గ్రామ తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకు ముక్తుల హసన్, రాష్ట్ర మైనార్జీ ఉపాధ్యక్షులు మజాద్ రాజా, మండల టిడిపి అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామంలోని చెన్ను నరేంద్రబాబు మృతిచెందగా ఆ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరు అవ్వగా, ముందుగా పదివేల రూపాయలను స్థానిక గ్రామ సర్పంచ్ వెన్న షైనీ చేతుల మీదగా నరేంద్రబాబు సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెన్న షైనీ మాట్లాడుతూ నరేంద్ర బాబుకు వైఎస్ఆర్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని, సంఘటన జరిగిన వెంటనే పదివేల రూపాయలను అందజేసినట్లు, మిగతా 90, 000 నరేంద్రబాబు సతీమణి అకౌంట్లో పడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిశె మాధవరావు, ఎంపిటిసి సభ్యులు బడే హేమగంగాధరరావు వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ పోతన నాగరాజు, గుడిపల్లి వీరబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్, తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ చాంబర్‌లో మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రితో బుధవారం జరగబోయే సమావేశానికి ముందుగా సిద్ధపడే విషయాలకు సంబంధించి స్థానిక శాసన సభ్యులు, రెవెన్యూ, మున్సి పల్ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. తొలుత మచిలీ పట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) తన నియోజక వర్గంలో వివిధ ప్రజా సమస్యల పరిష్కరిం చాలని జిల్లా కలెక్టరును కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని నాని అధికారులతో మాట్లాడుతూ, జగనన్న ఇళ్లకు సంబంధిం చిన లేఔట్లు, కాలనీలకు సంబంధించిన వివిధ సమ స్యలు, నియోజకవర్గంలో భూ సేకరణకు సంబంధించిన విషయాలు, మచిలీపట్నం పోర్టుకు సంబంధించిన భూ సేకరణ అంశాలు, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులు ఎంచుకున్న ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే కట్టించనున్న ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా తక్షణ చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ఆర్డీవో ఐ. కిషోర్, తహశీల్దార్ శ్రీవిద్య, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమస్యలపై చర్చిస్తున్న ఎంఎల్ఎ పేర్ని నాని, కలెక్టర్ రాజాబాబు

అక్రమ కేసులు ఎత్తివేయాలని ధర్నా

ప్రజాశక్తి-చల్లపల్లి : మహిళా సమాఖ్య నేతలపై మణిపూర్ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లను పరిశీలించడానికి వెళ్లిన మహిళా సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అనిరాజా, జాతీయ ఉపాధ్యక్షురాలు నిషా సిద్గు, అడ్వకేట్ దీక్ష దివేదిల పై మణిపూర్ బిజెపి ప్రభుత్వం అక్రమంగా బనయించిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రధాన సెంటర్లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు నెలలనుండి హింసాత్మక సంఘటనలు జరుగుతున్న నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రమైన మణిపూర్లో హింసాత్మక ఘటనలో జరుగుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోకుండా విదేశీ టూర్లు తిరుగుతూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పందించి మణిపూర్ లో అల్లర్లను ఆపేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య నాయకులు మల్లుపెద్ది రాణికుమారి, కంఠంనేని జ్యోత్స్నా దేవి, కంచర్ల కుమారి, సిపిఎం సీనియర్ నాయ కులు వాకా రామచంద్రరావు, మండల పార్టీ కార్యదర్శి, యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహ మ్మద్ కరీముల్లా, సీనియర్ నాయకులు నంద్యాల ప్రభు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన రైతు జీవిత బీమా పథకం ప్రయోజనకరం అని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు చింతలమడకు చెందిన రైతు దివంగత సూదాని సురేష్ సతీమణి రమాదేవికి చల్లపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు జీవిత బీమా పథకం ద్వారా రూ.లక్ష క్లెయిమ్ ఎమ్మెల్యే మంగళవారం అందచేశారు.కేడీసీసీ బ్యాంకుజిల్లాలో నూతనంగా జిల్లాలో ప్రవేశపెట్టిన పథకం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంలో తొలిక్లెయిమ్ చింతలమడలో లబ్ధిదారుకు అందచేశారు. ఈ సందర్భంగా శాస సభ్యులు మాట్లాడుతూ సహకార సంఘంలో రుణం పొందిన రైతు రూ.342, కేడీసీసీ బ్యాంకు రూ.342, పీఏసీఎస్ రూ.172 మొత్తం రూ.856 చెల్లిస్తే జీవిత బీమా సౌకర్యం లభిస్తుందన్నారు.ప్రమాదవశాత్తూ లేదా సహజ మరణం పొందినా ఈ పథకం ద్వారా రూ.లక్ష క్లెయిమ్ లభిస్తుందన్నారు. దీంతోపాటు రూ.లక్ష లోపు రుణంపై వడ్డీ కూడా మాఫీ అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ పాగోలు నాగసీతా రామారావు (ఫణి), సొసైటీ సీఈఓ తోట కష్ణారావు, ఎంపీడీఓ సీహెచ్.చిన రాట్నాలు, వైసిపి నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, ఘంటసాల ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావ్, లక్ష్మీపురం సర్పంచులు కొల్లూరి కోటేశ్వరరావు, వల్లూరు ఉమాచ గోపికృష్ణ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో రహదారుల అభివద్ధికి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి సహకారంతో ప్రధానమంత్రి సడక్ యోజన పథకం -3 కింద రూ. ఐదు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపులపాడు మండలం రామన్నగూడెం వయా ఆర్ ఏ పేట మీదుగా ఆరు పాయింట్ ఎనిమిది కిలోమీటర్ల పొడవునా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు శాంక్షన్ వచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని రైతులు కొత్తగా రహదారి నిర్మాణం చేయడం వల్ల పొలాల్లో పడిన పంటలు సులువుగా బయటకు తీసుకురావడానికి వీలుంటుందని, ఎంతో ముఖ్యమైన ఈ రహదారి నిర్మాణానికి కషి చేయాలని రైతులు ఎంతో బాధతో తనకు సమస్య చెప్పారని, తాను స్పందించి వెంటనే ఎంపీ బాలసౌరికి విన్నవించగా నిధులు శాంక్షన్ చేయించారని పేర్కొన్నారు.

స్వచ్ఛ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఎన్నికల నమోదు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ లోని తన చాంబరు నుంచి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2024కు సంబంధించి ఓటర్ల జాబితా తయారీపై ఎన్నికల అధికారులు తీసుకోవలసిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, తొలగింపులు, 10 మందికి మించిన ఓటర్ల కుటుంబాల వివరాలు, వంద సంవత్సరాలకు పైబడిన ఓటర్లు, నిరాశ్రయుల వ్యక్తుల గుర్తింపు, యువ ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ క్రమంలో జిల్లాలోని ఓటర్ల జాబితా తయారీ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయనకు తెలిపారు. పెడన, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాలలో ఈపీ రేషియో(జనాభా ఓటర్ల నిష్పత్తి) ఎక్కువగా నమోదయిందని, దీనిని పునపరిశీలించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాలలు పున ప్రారంభమైన నేపథ్యంలో నూతన ఓటర్ల నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం కోసం నగరంలో ఇటీవల బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎమ్.వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్యామ్ నాథ్, ఎన్నికల నమోదు అధికారులు తదితరులు కలెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

బదిలీకి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ఎస్‌పిడి ఆదేశాల ప్రకారం కష్ణా జిల్లా సమగ్ర శిక్ష, ఆధ్వర్యములో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సిఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, మండల అకౌంటెంట్‌లు, మెసెంజర్‌లు బదిలీల కొరకు ఈ నెల 22.లోపు దరఖాస్తులు సమగ్ర శిక్ష, కష్ణా జిల్లా మచిలీ పట్టణం కార్యాలయ మునకు పంపించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఎ. శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ శివారు రేగులంక గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్ తెలిపారు. ఈ విగ్రహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. సభాధ్యక్షులుగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, పామర్రు శాసనసభ్య లు కైలే అనిల్ కుమార్ పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు వేలాదిగా తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కర్ర సుధాకర్, గ్రామ పెద్దలు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విరాళం అందజేత : జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ శివారు రేగులంక గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి 20వేల విరాళం అందజేశారు. మంగళవారం రేగులంక గ్రామానికి వెళ్లిన శేషుబాబు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులతో మాట్లాడి ఆ నగదు మొత్తాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శేషుబాబుతోపాటు ఎంపిటిసి బొప్పన భాను సుబ్బారావు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేమల్లికి పితృవియోగం

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణ వైసీపీ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి) తండ్రి రేమల్లి గాబ్రియేల్ మంగళవారం స్థానిక పెద్దఎరికిపాడులోని అయన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందాడు. అయనకు ముగ్గురు కూమార్లు, 1కుమారై ఉన్నారు. రేమల్లి నీలాకాంత్(పసి)ని వైపిపికి చెందిన రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి శివసుబ్రహ్మణ్యం(చంటి), నందివాడ ఎంపిపి పేయ్యల ఆదాం, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నాయకులు ఏలిషా, వెంపటి సైమన్, విక్టర్‌పాల్, తదితరలు పాల్గొన్నారు.

రైల్వే ఏడిఆర్ఎంకు ఎంఎల్‌సి లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో క్లీనింగ్, వాటర్ సెక్షన్లలో విధుల్లో ఆపిన కాంట్రాక్ట్ కార్మికులను పనిలోకి తీసుకోవాలి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రైల్వే ఏ.డి.ఆర్.ఎం. ఎం.శ్రీకాంత్‌కి కే.ఎస్.లక్ష్మణరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ రైల్వే స్టేషన్లో గత 15 సంవత్సరాలుగా పారిశుధ్యం కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఈ నెల 15న కాంట్రాక్టు తీసుకున్న రక్షక్ సెక్యూరిటీ సంస్థ పని నుండి ఆపివేసిందని, ఇది బాధాకరమన్నారు. వారిని తిరిగి పనిలోకి తీసుకొమ్మని కాంట్రాక్టర్‌ని అనేకసార్లు అడిగామని, అయినా నా ఇష్టం, నాకు ఇష్టమైన వారిని తీసుకుంటా అంటూ సుమారు 60 మంది మహిళా కాక్మికులను తీసుకోకుండా ఆపివేయడం సరికాదన్నారు. వారిని పనిలో కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు..దానిపై స్పందించిన ఏడిఆర్ఎం సమస్య పరిష్కారం కోసం కాంట్రాక్టర్‌తో మాట్లాడతానని చెప్పారన్నారు. రైల్వే అధికారికి వినతి పత్రం సమర్పించిన వారిలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వై. ఆదిలక్ష్మి, ఈ వీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకట్ట వంతెనకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రమాదకరంగా మారిన ఎర్ర కట్ట వంతెనకు యుద్ధప్రాతి పతికన మరమ్మతులు చేయాలని రైల్వే అధికారులకు జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ 55వ డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ఎర్రకట్ట రోడ్డుకి మరమ్మత్తులు చేయాలని తద్వారా ఈ ప్రాంత వాసులకు రాకపోకలు సులభతరం చేయాలని, ఈ ప్రాంత వాసులకి బస్సు, ఆటో సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వచ్చే పరిస్థితి కూడా లేదని, నైజాం గేట్ పంజా సెంటర్ వద్దనుండి చిట్టినగర్ వెళ్లాలన్న మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జి వైపుకు వెళ్లాలన్నా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆందోళనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్, పల్లంటి ఆది,సోమి మహేష్,గారే మురళి, అడ్డూరి తమ్మురావు, కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, ఏలూరి సాయి శరత్, పులి చేరి రమేష్, బంటుమిల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ నందు కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారర నగరపాలక సంస్థ 50 డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో అవసరమైన వివిధ ప్రాంతాలలో కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తూ నూతనంగా వీధిలైట్లు బిగించాలని బోయి సత్యబాబు మంగలవారం విఎంసి కమిషనర్ పుండ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో కరెంటు తీగలకి దగ్గర్లో ఉన్న చెట్లు కొమ్ములను తొలగించాలని, గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న రావి చెట్టును కూడా తొలగిం చాలని ఈ సందర్భంగా కమిషనర్‌కి వివరించారు. చెట్లు కొమ్ములు వేపుగా పెరగడం వలన వర్షాకాలం వీచే గాలులకు కరెంటు వైర్లు టచ్ అయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ముందస్తు చర్యలుగా చెట్ల కొమ్మలను, ప్రమాదకర చెట్లను తొలగించి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ తగు చర్యలు చేపట్టడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు సత్యబాబు పేర్కొన్నారు.

చినుకు పడితే చిత్తడే

ప్రజాశక్తి ఎ.కొండూరు : మండలంలోని మత్రియా, పాల్తియా తండా గ్రామ పంచాయితీల అభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఎన్టీఆర్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, తండా వాసులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన ఎ. కొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ మత్రియా తండా చైతన్య నగర్, తండా ఎ కొండూరు పంచాయితీలో 40 ఏళ్లపాటు కలిసి ఉన్నప్పుడు ఎలాంటి అభివద్ధికి నోచుకోలే దన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగాగిరిజన తండాలు అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, గిరిజనులు దుర్భర జీవితాలను వెళ్లబుచ్చుతున్నారని అన్నారు. పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా గిరిజన బ్రతుకుల్లో రవ్వంతైనా మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో అంతర్గత రహదారులు చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారి పాదచారులు, వాహన చోదకులు నరకయాతన పడుతున్నా రన్నారు. వర్షం కురిస్తే వాగులు వంకలు పొంగి ప్రవహించి వల్లపు ప్రాంతమైన మత్రియా తండా చైతన్య నగర్ తండాలు వరదముంపునకు గురవుతున్నాయన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో ఈ రెండు తండాలు వరద ముంపు గురికాగా నేటి వరకు పాలకులు అధికారులు తీసుకున్న చర్యలు శూన్యం. తండాలు పల్లపు ప్రాంతం కావడం వల్ల వర్షపు నీరు ప్రవహించడానికి డ్రైనేజీ సౌకర్యం, అంతర్గత రహదారుల సౌకర్యం లేక నీరు నిలవ ఉండి దోమలు విపరీతంగా పెరిగి సీజనల్ వ్యాధులు టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వైరల్ జ్వరాలు సోకి ప్రజలు నానా అవస్థలకు గురికావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఓ పక్క కిడ్నీ మహమ్మారి గిరిజన తండాలను పట్టిపీడిస్తుంటే, మరోపక్కరోడ్ల దుస్థితి అధ్వానంగా మారడంతో ప్రజలు భయం భయంగా కాలం వెళ్ళదీస్తున్నారు. వర్షాకాలంలో తండా గ్రామాల్లో మౌలిక వసతులు లేక గిరిజన బ్రతుకులు సతమతమవుతున్నాయి ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు తండాలవైపు దష్టి సారించి తండాలను,రోడ్లను అభివద్ధి చేయాలని కుమార్ నాయక్, తండావాస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

సచివాలయ వ్యవస్థతోనే ప్రజలకు మేలు

ప్రజాశక్తి - గంపలగూడెం: జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఊటుకూరు గ్రామ సర్పంచ్ బొల్లె పోగు రేణుక తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేణుక మాట్లాడారు. స్థానిక సచివాలయంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా దాదాపు రెండు వేలకు పైగా వివిధ రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు జారీ చేసినట్లు తెలిపారు. పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు ఆలపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామంలో వాలంటీర్ల వ్యవస్థతో అభివద్ధి ముందుకు దూసుకు పోతున్నట్లు వివరించారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు మంచి జరుగు తుంది అంటే అది జగనన్న తోనే సాధ్యమన్నారు. తాసిల్దార్ జి బాలకష్ణారెడ్డి, మండల విస్తరణ అధికారి డి బాబురావు పాల్గొన్నారు. అలాగే కొనిజర్ల గ్రామంలో 1000 సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఎంపీడీవో వైపిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆధార్ సేవలు ప్రజలు వినియోగించుకున్నట్లు ఎంఈఓ పివీ డిఎల్ నరసింహారావు వివరించారు. మంగళవారం రెండు గ్రామాల్లో రెండు బందాలుగా ఏర్పడి అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సఫలం చేశారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో, ముగ్గురు చిరువ్యాపారులకు మూడు తోపుడుబళ్లను, నందిగామ నియోజకవర్గంలో వికలాంగునికి మూడు చక్రాల సైకిలును అందజేశారు. కేశినేని భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ తోపుడుబళ్లు, ట్రైసైకిల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నె ప్రసాద్ (అన్న), లింగమనేని శివరాం ప్రసాద్, బొమ్మసాని సుబ్బారావు, అమనుల్లా ఖాన్, ఎమ్మెస్ బేగ్, సారిపల్లి రాధాకష్ణ, మరుపిళ్ల తిరుమలేష్, వీర్లపాడు మధు, నందిగామ ప్రభు, రేపాల మోహన్‌రావు, ఎర్రరామారావు, పిళ్లా సుదర్శన్, మాధవ్, కుప్పుల గంగాధర్, దూది బ్రహ్మయాదవ్, తాజుద్దీన్, సుభాని, నాగు, నాగబాబు, సంభాని ఝాన్సీ, వహీద్, రాము, లక్ష్మీనారాయణ, పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ కొడతా : ఎంఎల్ఎ రక్షణ నిధి

ప్రజాశక్తి - తిరువూరు : మూడోసారి కూడా తిరువూరు నియోజక వర్గం నుండే పోటీ చేసి హ్యాట్రిక్ కొడతానని ఎమ్మెల్యే రక్షణనిధి స్పష్టం చేశారు. తిరువూరులోని తన కార్యాలయంలో మంగవారం ఎమ్మెల్యే విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా అయన మాట్లాడుతూ 2024 ఎన్నికలో తాను భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే నిధుల కింద ఈనాలుగేళ్లలో రూ.15 కోట్లు నియోజక వర్గానికి మంజూరు చేశారని, నాలుగు మండలాల్లో అభివద్ధి చేశానన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాష్ట్రంలో జగన్ అమలు చేస్తున్నార న్నారు. రాజధానిలో 50 వేలకు పైగా పేదల కు ఇళ్ల స్థలాలిస్తే టిడిపి కోర్టుల ద్వారా అడ్డు కునే ప్రయత్నం చేయ డం దుర్మార్గమన్నారు. అమరావతి ఆర్–5 జోన్ పరిధిలో పేదలు ఉండకూడదన్న దురుద్దేశంతో టిడిపి వ్యవ హరిస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి యరమల రామ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, పర సా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, పరసా సత్యనారాయణ, మూడు దుర్గారా వు విసన్నపేట ఎంపీపీ మేరీ వనజాక్షి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సురక్షతో సత్వరమే ధ్రువీకరణ పత్రాలు

ప్రజాశక్తి - వత్సవాయి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా త్వరితగతిన ధ్రువపత్రాలు అందుతున్నాయని ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను అన్నారు మండలంలో దేచుపాలేం, మంగోలు గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకునే విషయంలో ఎవరు మిగిలిపోకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మంగొల్లు గ్రామంలో 63 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను అందజేశారు. దేచిపాలెం గ్రామంలో గ్రామస్తులకు తడి,పొడి చెత్తబిన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేసుపోగు దేవమని, సర్పంచులు, గ్రామ ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు పాల్గొన్నారు.

పెన్షన్‌పై ఎంపికి వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎల్ఐసి, జిఐసి సంస్థలలో రిటైరైన ఉద్యోగులకు ఫామిలీ పెన్షన్ 30 శాతంగా ఇవ్వాలని ఆలిండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఐఐపిఎ) విజయవాడ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పార్లమెంట్ సభ్యులు కేశినేని నానిని కలిసి వినతి పత్రం అందించారు. పెన్షనర్ మరణం అనంతరం వచ్చే ఫామిలీ పెన్షన్ 15 శాతమేనన్నారు. దానిని 30 శాతం చెయ్యటానికి యాజమాన్యం అంగీకరించి కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాదన పంపినా ఇంకా ప్రభుత్వం ఆమోదం తెలియ చెయ్యలేదని వివరించారు ప్రభుత్వం పై ఏ మాత్రం భారం పడని ఈ సమస్యపై వారి దష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించటానికి కషి చేయాలని ఎంపిని కోరారు.

ఎఫ్‌డిలపై ప్రత్యేక వడ్డీ రేటు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో డిపాజిట్ చేసుకునే ఖాతాదారులకు 7.60 శాతం వడ్డీ రేటును అందిస్తున్నామని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు ఇన్‌ఛార్జి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు నిర్వహిస్తున్న అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఫిక్సడ్ డిపాజిట్‌పై ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నామని తెలిపారు. అలాగే కావాల్సిన సమయంలో నగదు ఉపసంహరించుకునే డిపాజిట్లపై 7.65 శాతం వడ్డీ రేటు అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్ ఉంటుందని తెలిపారు. నగదు ఉపసంహరించుటకు అవకాశం లేని డిపాజిట్లపై సాలీనా 7.75 శాతం వడ్డీరేటు అందిస్తున్నామని తెలిపారు.

భోజనం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 24వ వార్డు మిట్టగూడేనికి చెందిన ముజావర్ బాబు సాహెబ్ మంగళవారం ఉదయం మరణించినారు. అదేవిధంగా మెట్టగూడెంకు చెందిన షేక్ జాన్ మియా తల్లి షేక్ మస్తాన్‌బి మరణించారు. ఈ విషయాన్ని మిట్టగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్, షేక్ అక్బర్ అన్నా క్యాంటీన్ నిర్వాహకులు మైనేని రాధాకష్ణకి తెలుపగా అన్న క్యాంటీన్ నుంచి 200 మందికి భోజనాలు రాధాకృష్ణ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో 11 కె. వి లలితా నగర్ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 19వ తేదీ బుధవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు జోజినగర్, లలితా నగర్, పోలీస్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, నేతాజీ స్కూల్ రోడ్డు, నూరి మసీద్ రోడ్డు, రైతు బజార్ రోడ్డు, మానవ మందిర్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విజయవాడ టౌన్ కార్యనిర్వా హక ఇంజనీర్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగ దారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష

అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాల కింద వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్ నుండి క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, ఆడుదాం ఆంధ్ర తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లో జగనన్నకు చెబుదాం కింద వచ్చిన అర్జీలను పరిష్కరించినట్లు చూపుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని స్పష్టం చేస్తూ ఇకపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సరైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించినప్పటికీ మళ్లీ వచ్చిన అర్జీలను మండల ఆడిట్ బందాలు జాగ్రత్తగా పరిశీలించి వచ్చిన సమస్యను ఏ విధంగా పరిష్కరించారో, సమాధానం సరిగా ఉందా లేదా చూడాలన్నారు. సంబంధిత అర్జీదారులతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. వచ్చేవారం మరల సమీక్షించడం జరుగుతుందని ఆలోగా అన్ని అర్జీలు పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాలన్నారు. అర్జీదారుడు ఏమి కావాలని కోరుతున్నారో అంతమేరకే సమాధానం చెప్పాలని అనవసరమైన విషయాలు ప్రస్తావించరాదని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డి, డి ఎల్ డి ఓ సుబ్బారావు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాదు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జ్యోతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని సిఐటియు కష్ణాజిల్లా కమిటీ సభ్యులు బి. రాజేష్ అన్నారు. మంగళవారం ఆర్డీవో డిప్యూటీ తాహసిల్దారు శ్రీనివాస్ కి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఉయ్యూరు పట్నంలో కార్మికుల సంఖ్య రోజుకి పెరుగుతుందని అన్నారు. వర్క్ షాప్ లతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. వర్షాకాలం వస్తే తమ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని ఆరోపించారు. అదేవిధంగా అద్దె షాపులు దొరకక ఇబ్బంది మరోపక్క విద్యుత్ ఛార్జీలు పెరగడంతో మరొక ఇబ్బందితో ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి ఆటోనగర్ కి ఏర్పాటు చేస్తే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి సజ్జా బాల్ గంగాధర్, అధ్యక్షులు ఎస్.కె ఇస్మాయిల్, టు వీలర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇబ్రహీం, మురళి, జగన్నాథరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పరిసర ప్రాంత ప్రజల సూచనలు, సలహాల నిమిత్తం బుధవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు డయల్ యువర్ కార్యక్రమం నిర్వహిస్తునట్టు డిపో మేనేజర్ తెలిపారు. 9959224796 సెల్ నంబరుకు ఫోన్చేసి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఐజి

ప్రజాశక్తి-పమిడిముక్కల : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు మరువలేని దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని ఏలూరు రేంజ్ డిఐజి జివి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన పమిడిముక్కల పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భద్రత, మహిళా రక్షణ ముఖ్యమని ఆయన అన్నారు. తాడంకి, లంకపల్లి మంటాడ గ్రామాల్లో పోలీసులు రాత్రివేళ నిఘా పెట్టాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, గ్రామ సచివాలయం పోలీసులు ప్రముఖ పాత్ర వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జాషువా, సిఐ చలపతిరావు, పమిడిముక్కల ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎఎన్ఎంలపై వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పల్నాడు జిల్లాకు చెందిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రసాద్ అనే కాంట్రాక్ట్ ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగి రెగ్యులర్ ఏఎన్ ఎమ్‌లని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పలువురు ఏఎన్ఎమ్‌లు మంగళవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకూరు శ్రీనివాసరావు, మహిళా విభాగం నాయకురాలు కొమ్ము అనిత, ఏఎన్ఎంల సంఘ నాయకురాళ్లు మేడూరి సలోమీ, కేశన ఇందిరా లు మాట్లాడుతూ తాజాగా ప్రభుత్వం ఎంఎల్‌హెచ్‌పి లని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ గా పేరుమార్చడంతో ఇక కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే సదరు ఆ ఎమ్ఎ ల్‌హెచ్‌పిలు తమపై అజమాయిషీ ప్రదర్శించేందుకు తెగబడుతున్నారని విమర్శించారు. అందులో భాగంగానే పల్నాడు జిల్లాకి చెందిన ప్రసాద్ అనే ఎం. ఎల్‌హెచ్‌పి నోటికొచ్చినట్లు ఏఎన్ఎమ్ లని దూషించాడని, ప్రభుత్వం తక్షణమే అతని పై తగిన చర్యలు చేపట్టి అతన్ని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో పెటేటి సుధా రాణి,బండి ఝాన్సీ, బడుగు అరుణ, ప్రసూనంబ, పామర్తి నాగ నాంచారమ్మ,గుంటూరు వనజాక్షి, నిమ్మగడ్డ భాగ్యవతి, డి. సుధ, మార్తా పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక పడమర వీధిలో బండిరేవు కోడు గట్టున సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.40లక్షలతో 86 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పూజలు చేసి మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముమ్మనేని నాని,పంచాయతి కార్యదర్శి ఫేర్ని మాధవేంద్రరావు, వార్డు సభ్యులు బళ్ళా వాసు, అంబటి భువనేశ్వరరావు, టీడీపీ నేతలు రావి రాజేశ్వరరావు, వేముల హరికష్ణ, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా రొయ్యల ఫ్యాక్టరీ ఏర్పాటు

- ఫ్యాక్టరీలో పనిచేసే వారికి కాలుష్యం వల్ల అనారోగ్యాలు
- కనీస వేతనం రాకుండా కూలీల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం

ప్రజాశక్తి - గుడివాడ : పెరుగుతున్న అధిక జీవన భారాలతో పేదలు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక అనారోగ్యాల బారిన పడే పనులకు వెళ్ళి మంచాన పడి జీవనం సాగిస్తున్నారు. ఇదే అదునుగా భవించిన కొంత మంది పేదల రక్తంతో వ్యాపారాలు నిర్వహిస్తూ కోట్లకు అధిపతులు అవుతున్నారు. ఇటీవల కాలంలో గుడివాడలోని బొమ్ములూరు గ్రామంలో ఎంటువంటి అనుమతులు లేకుండా ప్రజల ఆర్యోగాలతో సంబంధం లేకుండా డబ్బును సంపాధించేందుకు పేరు ఊరు లేని రొయ్యల ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఈ ఫ్యాక్టరిలో పనిచేసే వారి అరోగ్యం, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వచ్చే దుర్వాసనకు ఎంటువంటి పరిష్కారం చూపకుండా కాలుష్యం వెదజల్లే కొన్ని రొయ్యలను వలిపించే వ్యాపారం నిర్వహిస్తున్నారు. రొయ్యల ఫ్యాక్టరీలో సూమరు 200 మంది కూలిపని చేసే వారికి కనీస వేతనం కూడా రాకుండా రోజుకు సుమారు రూ.200 మాత్రమే రావడం,

కూలీకి వెళ్లి వస్తున్న మహిళలు

వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తూ బాడా బాబులు పేదల శ్రమను దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. డబ్బుకు దాసోహం అయిన అధికారులు వ్యాపారులకు అండగా నిలబడి కనీసం పనిచేసే వారికి భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు కూడ పాటిస్తున్నరో లేదో అని చూడకుండా అండగా నిలవడం బాదాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో ఇటీవల కోళ్ళఫారం ఉండే ప్రాంతంలో రొయ్యలను వలిచి ఎగుమతులు చేసే రొయ్యల ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. విచిత్రం ఏమిటంటే ఈ ఫ్యాక్టరీకి పేరు కూడా లేకపోవడం గమనర్హం. ఈ ఫ్యాక్టరీకి ఎంటువంటి అనుమతులు లేవని బొమ్ములూరు గ్రామస్తుల సమాచారం. ఈ ఫ్యాక్టరిలోకి వేరు వేరు ప్రాంతాలలో ఉన్న చెరువులలో పట్టిన రొయ్యలను ఇక్కడకు తీసుకు వస్తారు. ఈ ఫ్యాక్టరిలో ఎక్కువగా పనిచేసేది పేద మహిళా కూలీలు, మైనర్ బాలబాలికలు. దుర్వాసన వేదజల్లే రొయ్యలకు ఉన్న తల, పెక్కులను తొలగిం చేందుకు కనీసం మాస్కులు కూడా లేకుండా పనిచేయిస్తున్నట్లు వినికిడి. పనిచేసే వారికి రొయ్యలను కౌంట్‌ల ప్రకారం వలిపించుకుంటునట్లు, కనీస వేతనం కూడా లేకుండా శ్రమను దోచుకుంటున్నట్లు అందులో పనిచేసే కూలీలు చెప్పడం గమనార్హం. విచిత్రం ఎమిటంటే ఈ ఫ్యాక్టరీ గుడివాడలో ఉన్నట్లు కూడా తెలియదని కొంతమంది అధికారులు చెప్పడం కొసమెరుపు. రోజువారీ కూలీ పని చేస్తే కనీసం, వేతనం రాకున్న, అనారోగ్యాల భారిన పడినా, కుటుంబ పోషణకు తప్పడం లేదని కొంత మంది చెప్పడం బాధాకరం. ఇప్పటికైన సంబధింత అధికారులు ఈ ఫ్యాక్టరీలో పనిచేసే వారికి పనిభద్రత, కనీసవేతనం, అనారోగ్యాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గన్నవరం-ఎయిమ్స్‌కు బస్సు సర్వీసు

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 20వ తేదీ గురువారం నుండి గన్నవరం నుండి మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ కు వెళ్ళుటకు కోసం రూట్ నెం : 116ఎ నెంబర్ తో బస్సు నడపనున్నట్లు ఆర్‌టిసి డియం శివాజీ తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు ఉదయం 07.15 గంటలకు గన్నవరంలో బయలుదేరి నిడమానూరు, రామ వరప్పాడు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ మీదుగా 09.00 గంటలకు మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ మీదుగా మంగళగిరి చేరుతుందన్నారు. మళ్లీ సాయంత్రం 03.20 గంటల కు మంగళగిరిలో బయలుదేరి ఎయిమ్స్ మీదుగా 17.00 గంటలకు గన్నవరం చేరుతుందన్నారు. ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

అరుణాచలంకు ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఉయ్యూరు ఆర్టీసీ డిపోనుండి అరుణాచలంకు ఆదివారం రాత్రి 7 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కెఎస్ఆర్ కె ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం కాణిపాకం చేరుకుని అక్కడ వినాయకుని దర్శనం అనంతరం బయలుదేరి సాయంత్రం శ్రీపురం(గోల్డెన్ టెంపుల్) దర్శనం, అదేరోజు రాత్రి అరుణాచలం చేరుకుని ఒకటవ తేదీ ఉదయం దర్శనం చేసుకున్న తరువాత బయలుదేరి కాంచిపురం (కంచి), తిరుత్తణి కుమారస్వామిని దర్శించుకుని కాళహస్తి చేరుకుని అక్కడ వాయులింగేశ్వరస్వామి దర్శించి 2వతేదీ ఉయ్యూరు చేరుకుంటుందని తె లిపారు. టికెట్టు ధర రూ.3వేలని, ఆఫికెట్టు రూ.2250 కాగా, విజయవాడ నుండి రూ.2,900 ఆఫ్టికెట్టు రూ.2,175, యాత్రకు రానుపోను ఖర్చులు ఎవరివి వారివేనని, ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని వివరాలకు 7382893468 సెల్ నంబరుకు సంప్ర దించవ్చని తెలిపారు.

ఎన్‌డిఆర్‌ఎఫ్‌లో ప్లాంటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్‌డిఆర్‌ఎఫ్ , సిఏపి ఎఫ్ఎస్, ఏఆర్ అండ్ ఎన్ఎస్‌జి ద్వారా మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో 4 కోట్ల మొక్కలు నాటాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ప్రణాళికలో భాగంగా కొండ పావులూరులో 10వ బిఎన్ ఎన్‌డిఆర్‌ఎఫ్‌లో మంగళవారం వెయ్యి మొక్కలు నాటారు. వర్షాకాలం దష్టిలో ఉంచుకుని లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్ణాజిల్లా (ఎపి) మిషన్ మోడ్‌లో గత రెండు రోజుల్లో హెచ్‌క్యూ ప్రదేశంలో బెంగళూరు, హైదరాబాద్ విశాఖపట్నంలోని ప్రాంతీయ ప్రతిస్పందన కేంద్రాలలో మొక్కలు నాటారు. ఈ వారం మొత్తం 4500 మొక్కలు నాటనున్నారు. సిబ్బంది అందరు మొక్కలు నాటాలని, అవి పచ్చని ప్రపంచ సష్టికి ఎల్లవేళలా సహకరిస్తాయని అధికారులు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 20 నుండి ఆగష్టు 11 వ తేదీ వరకు జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సి ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబే ద్కర్ పార్కో జరిగిన సమావేశంలో మురళి మాట్లా డుతూ నరేంద్రమోడీ అధికారంలోకి రాకముందు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేసి తీరుతా మున్న ప్రభుత్వం మాట తప్పిం దన్నారు. వర్గీకరణ చేస్తేనే ఎస్సీలు అణగారిన మాదిగలకు భవిష్యత్తు ఉంటుద న్నారు. కేంద్ర ప్రభుత్వం తగిన రీతిన స్పందించకుంటే దేశ వ్యాప్తంగా ఉద్యమం మొదలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరివీధి, చిట్టిపండు, చెన్నై, దొడ్డి దానియేలు, కొలకలూరి దానియేలు, కలపాల అబ్రహం, బుబుషల వరపు వెంక టేశ్వరరావు, మోసాల, యేసు తదితరులు పాల్గొన్నారు.

ట్యూషన్ పాయింట్ ప్రారంభం

విజయవాడ: మాచవరం యారంవారివీధిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ కళ్యాణ మండపంలో అమరావతి బాలోత్సవం, విశ్వ మానవ సంక్షేమ సంఘం, పూలే అంబేద్కర్ పత్రిక అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న ట్యూషన్ పాయింట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా అమరావతి బాలోత్సవం కార్యదర్శి ఆర్.కొండలరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు మనోధైర్యాన్ని, వారికి పాఠ్యాంశాల్లో అర్థంకాని అంశాలను తెలియజేస్తూ విజయవాడ నగరంలోని దళిత, పేదలు నివాసముంటున్న సుమారు 200 ప్రాంతాల్లో ట్యూషన్ పాయింట్ల నిర్వహణకు అమరావతి బాలోత్సవం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులను చేయాలన్న లక్ష్యంతో పేదల నివాస ప్రాంతాల్లో ట్యూషన్ పాయింట్లకు సహాయ, సహకారాలు తమ సంస్థ అందిస్తుందన్నారు. రెండో డివిజన్ వైసిపి కార్పొరేటర్ భర్త అంబటిపూడి రవిప్రకాష్ మాట్లాడుతూ పిల్లలు చదుకునేందుకు వీలుగా కరెంట్, ఫ్యాన్లు ఇతర సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లెనిన్, కాంతయ్య, ఐజాక్ న్యూటన్, అనురాధ పాల్గొన్నారు.

కొత్తగా 17,557 మంది ఓటర్లు : కలెక్టర్

విజయవాడ : జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన ధరఖాస్తులను (క్లయిమ్స్)ను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సంక్షిప్త సవరణ–2024 లో భాగంగా ఓటర్ల చేర్పులు, తొలగింపులు, ఎలక్టరోల్ నవీకరణ, యువ ఓటర్ల నమోదు, తదితర అంశాలపై సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు కోసం వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతోందన్నారు. జిల్లాలో నేటి వరకు 16,00,108 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారన్నారు. ఓటర్ల స్త్రీ పురుష నిష్పత్తి వెయ్యికి 1039 గా ఉందన్నారు. జిల్లాలో 18 నుండి 19 సంవత్సరాలు కలిగిన యువతను కొత్తగా 17,557 మందికి ఓటు హక్కు కల్పించామన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ 2023 జనవరి 5 నాటికి ఉన్న 16 లక్షల 31 వేల 883 మంది ఓటర్లలో వలస వెల్లడం, చిరునామా మారడం, మరణించడం, ఫోటో సిమిలర్ ఎంట్రీస్ (పిఎస్ఇ) డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ (డిఎస్ఇ) తదితర కారణాలతో 51,882 మందిని తొలగించడం జరిగిందన్నారు. జెండర్ రేషియో1039 గాను, పాపులేషన్ రేషియో 680 గా నమోదు చేశామన్నారు. ఫారం–6, 6ఎ, 7, మరియు 8 కు సంబందించి 26,336 దరఖాస్తులు రాగా వీటిలో 15,925 దరఖాస్తులను అప్‌డేట్ చేశామని, మిగిలిన వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. ఈ నెల 21వ తేది నుండి ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలోని 7 నియోజకవర్గాలలోని బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ నెల 20వ తేదిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెసి డాక్టర్ పి.సంపత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్న దినకర్ పుట్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవోలు ఎ.రవీంద్రరావు, వైవి ప్రసన్నలక్ష్మి, జడ్పిసిఇవో వి.జ్యోతిబసు, డిఆర్‌డిఎ పిడి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి–పెదపారుపూడి: స్థానిక సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, పెదపారుపూడి సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్, ఈదులమద్దాల సర్పంచ్ వంగర హిమబిందు చంద్రం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జెడి ఏఎస్‌ఏ దివాకర్, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి నాగభూషణం పాల్గొన్నారు. **ప్రజాశక్తి–గుడ్లవల్లేరు:** మండలంలోని పురిటిపాడు సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ హనుమాన్ మస్తానా, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, ఎంపీటీసీ సభ్యులు ముక్కు సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ అనగాని రంగారావు, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను బోరడ సత్యవతి భర్త సింగుపిళ్ళ రాము, డోర్ నంబర్ 26-04-20, జ్ఞానోలివ్ స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో నివాసం ఉంటున్నాను. నా పేరు బోరడ సత్యవతి (పాత పేరు) నుండి **సింగుపిళ్ళ ఇందు** (కొత్త పేరు) గా మార్చుకోవడం జరిగింది. ఇప్పటి నుండి నా పేరు **సింగుపిళ్ళ ఇందు** గా పిలవబడుతుంది.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప॥గో॥జిల్లా

M.V.O.P. No. 60/2022

బిట్వీన్:

జువ్వల విజయలక్ష్మి & Others **–పిటీషనర్స్**

అండ్

బుంగ అర్జునరావు & Others **–రెస్పాండెంట్సు**

టు: ***ఆర్–2:***

మహమ్మద్ అజారుద్దీన్, S/o. కాజ మెహిను, R/o. 4/128, రాజుపేట, క్రొత్త మసీదు దగ్గర, మచిలీపట్నం – 521001.

ఓనర్ ఆఫ్ Swift కార్ నెం. AP 16 DN 3614

మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి. నెం. 60/2022 లో పై తెలిపిన 2వ ప్రతివాది అయి వున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరవు ప్రకారం మీరు **ఆగస్టు నెల 11వ తేదీ 2023వ సం॥రం ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 11-08-2023

నిమ్మల వీర వెంకట సత్యనారాయణ
సెల్: 9848213165
నిమ్మల నవీన్
సెల్: 89781 22722
అడ్వకేట్స్, భీమవరం

మహరాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారికోర్టులో

E.P.15/2017, OS. 22/2015

Between:-
సురముపల్లి మురలీకృష్ణ .... D.H.R.
and
వంకాయలపాటి పుల్లారావు (డైడ్) అండ్ వగైరాలు .... J.D.Rs

To,

J.D. R5. కొటారు సామ్రాజ్యలక్ష్మీ W/o సత్యనారాయణ, D/o లేటు వంకాయలపాటి పుల్లారావు, హిందు, వయస్సు 46 సం..లు, విజయవాడ, విజయవాడ టౌన్.

J.D.R6.కొటారు రాజేష్, S/o రామస్వామి, లేటు వంకాయలపాటి గీత భర్త , హిందు వయస్సు 46 సం..లు, విజయవాడ, విజయవాడ టౌన్.

J.D.R7. కొటారు హర్ష నారాయణ S/o రాజేష్, లేటు వంకాయలపాటి గీత కుమారుడు, హిందు, వయస్సు 19 సం..లు, విజయవాడ, విజయవాడ టౌన్.

పైన పేర్కొన్న జె.డి.ఆర్స్ 5,6,7. జెడిఆర్స్ యొక్క హాజరు నిమిత్తం ది.27.7.2023 శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. కావున సదరు తేదీన పైన తెలిపిన జె.డి.ఆర్స్ అందరు స్వయంగా కాని లాయరు గారి ద్వారా గాని హాజరు అయి ఉదయం గం. 10–30 ని.లకు హాజరు అయి తమ యొక్క అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన జె.డి.ఆర్స్ 5,6,7 వారి యొక్క పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 27.7.2023.

ఎం.రాజశేఖర్,
డి.అర్జున,
న్యాయవాదులు, నందిగామ.

మొదటిపేజీ తరువాయి

ఆశాల ఘోష

కోతపెట్టారని, 60 సంవత్సరాలు నిండిన ఆశా వర్కర్లను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఒట్టి చేతులతో ఇంటికి పంపడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను శ్రమదోపిడీకి గురి చేస్తూ, కనీసమైన వేతనం కూడా ఇవ్వడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు పి శ్రీలక్ష్మి, చంద్రకళ, హవేలి కుమారి, బి కుమారి, దుర్గాలక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారికి నాయకులు వినతిపత్రం అందజేశారు.

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఆశ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పని చేయడంలేదని, ఈ ఫోన్లలో 14 రకాల యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ వర్క్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఫోన్ పని చేయకపోతే సొంత డబ్బు పెట్టి ఫోన్ కొనుగోలు చేయాలని వేధిస్తున్నారన్నారు. రికార్డులు కూడా సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని, లేకుంటే వేతనాలు కట్ చేస్తామని, ఉద్యోగం నుండి తొలగిస్తామని అధికారుల బెదిరింపులు, వేధింపులు పెరిగాయన్నారు. ఆన్‌లైన్ వర్కులపై _ శిక్షణ లేకపోవడంతో ఆశా వర్కర్స్ తీవ్ర ఆందోళనకు, మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షురాలు గుర్రం కుమారి మాట్లాడుతూ ఆశాలతో సంబంధంలేని పనులు చేయిస్తున్నారని, అధికారుల వేధింపులు ఆపకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బూర సుబ్రహ్మణ్యం, జై రావు, ఐసిఇయు డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి ఆశాలకు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాలో ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు స్వరూపరాణి, నాయకులు నాగలక్ష్మి, సరోజిని, చందన లక్ష్మి, వెంకటలక్ష్మి, కిరణ్ మై పాల్గొన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయికి వినతిపత్రం అందజేశారు.

కెడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్‌గా పద్మావతి

త్రీ మెన్ (త్రిసభ్య) కమిటీలను నియమించింది. ఆరు నెలలకు గడువు పొడిగించుకుంటూ వస్తున్నారు. మరో నెల రోజుల్లో ఈ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత త్రీమెన్ కమిటీల గడువు పొడిగించాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

ఒకే సామాజిక వర్గానికి చైర్‌పర్సన్ పోస్టులు

2019 నుంచి 2023 వరకు మూడు సార్లు కెడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్‌లను ప్రభుత్వం నియమించింది. మూడు సార్లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి పదవులు కేటాయించింది. తొలుత యార్లగడ్డ వెంకట్రావును, ఆ తర్వాత తన్నీరు నాగేశ్వరరావులను ప్రభుత్వం నియమించింది. తాజాగా తాతినేని పద్మావతిని ఆ పోస్టులో నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మూడుసార్లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి పదవులు కేటాయించడం చర్చనీయాంశమైంది. తాతినేని పద్మావతి గతంలో తోట్లవల్లూరు జడ్‌పిటిసిగా పని చేశారు. ఆర్‌టిసి విజయవాడ రీజియన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బలుసుపాటి సత్యనారాయణ,** S/o: అప్పారావు (లేటు), **వయస్సు** : 36 సం॥లు, **నివాసం** : డోరు నెం.2-35బి, తోటచర్ల గ్రామం, పెనుగంచిప్రోలు మం॥, యన్.టి.ఆర్. జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

యన్.టి.ఆర్. జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనుగంచిప్రోలు మండలం, తోచటర్ల గ్రామ పంచాయితీ ఏరియాలోని, తోటచర్ల గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 118రు. య0.02 1/2 శెంట్లు లేక 121 చ॥గ॥ స్థలము ఇందులో గల డాబా ఇంటికి **డాక్యుమెంట్ నెం.4271/2023** గల దానికి హద్దులు : **తూర్పు:** రోడ్డు, **దక్షిణం** : కడియాల తిరుమలయ్య గారి ఇల్లు, **పడమర** : చిగురుపాటి రమేష్ గారి ఇల్లు, **ఉత్తరం** : గొంది తరువాత కూచి వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కటుకూరి శారోన్ చక్రవర్తి,** S/o: అచ్చయ్య, **వయస్సు** : 51 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-22B, కొణిజర్ల, గంపలగూడెం, క్రిష్ణా జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

క్రిష్ణా జిల్లా, కొణిజర్ల గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గంపలగూడెం మండలం, కొణిజర్ల పంచాయితీ ఏరియాలో చేరినటువంటిన్ని కొణిజర్ల గ్రామ సర్వే నెం. 107-3 దాఖలా డోర్ నెం. 3-22Bరు దాఖలా చ॥గ॥ 241.4444లు లో **డాక్యుమెంట్ నెం. 114010/2022** గల ఇంటి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** కటుకూరి వెంకట్, **దక్షిణం** : కటుకూరి వెంకయ్య, **పడమర** : గ్రావెల్ రోడ్డు, **ఉత్తరం** : సి.సి.రోడ్డు.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

IN THE COURT OF HON'BLE II ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

O.P. **12** of **2021**

Between :
G. Lakshmi Kumari ... Petitioner

AND

T. Narasimha Rao and others ... Respondents

To,
C. Koteswara Rao S/o. Rayappa, R/o. C/o., D.No. 2-132/A, Govt. Hospital Backside, Kaikaluru, Krishna District-521333
...Respondent No..3

Take notice, that the above petitioner had filed the case against you for grant of compensation for the death of deceased in motor accident and the case is posted to **26-07-2023** at **10-30** AM for your appearance and counter . If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(By Order of the Court)

M. RAJESH KHANNA
Advocate
H.No.16-2-146/14/3, Malakpet, Hyderabad-500 036.
Cell : 9848260446
Counsel for Petitioner

HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
MACMA No. 2025 of 2015

Between:
The Oriental Insurance Company Limited, Rep. by its Branch Manager Visakhapatnam ...Appellant
And
Gorle Manga and another ...Respondents

To
Respondent No.1:
Gorle Manga, D/o. Ramunaidu, Aged 07 years, P. Dharmavaram, Visakhapatnam District. (Being minor rep. by her father and guardian Ramunaidu, S/o. Appanna, Hindu, 48 years, Occ: Business, R/o. P. Dharmavaram)
Respondent No.2:
Sri G.Ramesh, S/o.Ramachandran, Hindu, R/o.D.No.27-18-84, Congress Office Road, Vijayawada.

Please take notice that the Appellant has filed the above appeal before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi against you and another challenging the order and decree dated 06-11-2006 in MOP No.764 of 2001 on the file of the IX Additional District Judge-cum-Motor Vehicles Accident Tribunal (Fast Track Court), Visakhapatnam and the said appeal is posted to **07-08-2023** for your appearance **before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi** at **10.30 A.M.** personally or through your counsel failing which, the matter will be decided as per law.

(By Order of the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi)

A. JAYANTHI & G. SATYA PRASAD
Advocates
A-505, 'ELITE LX Apartments' Block-A, D.No.52-3-2A/4, Road No.3, NTR Colony Behind St. John's School, Gunadala, VIJAYAWADA-520 008
Cell: 99496 35252, 98661 91261

ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం ఇవ్వాలి

● ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - చల్లపల్లి : ప్రతి ఎకరాకు సాగు సాయం పదివేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు డిమాండ్ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గం అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం సమావేశం స్థానిక చంద్రరాజేశ్వరరావు వికాస కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు రూ. 2.45 లక్షల రుణ భారంతో ఉన్నారన్నారు. దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఆత్మ హత్యలు చేసుకున్న వారిలో అత్యధికులు పేద , కౌలు రైతులే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలలో అమలు చేస్తామని చెప్పే స్వామి

నాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు ఆటకెక్కించాయని ఎద్దేవా చేశారు. రైతుసంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏ మాత్రం సిద్ధంగా లేవన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అమ లుకు నోచుకోలే దన్నారు. ఆదాయం రెట్టింపు కాకపోగా, ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ప్రజలందరికి ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వాలలో చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల రైతు - వ్యవసాయానికి దూరమవుతున్నాడని తెలిపారు. ఈ దశలో రైతులు, కౌలు రైతులను ఆదుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేలు సాగుసాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ రైతుకు సన్మానం

ఉత్తమ రైతుగా ప్రభుత్వం నుండి అవార్డు పొందిన వేమూరి రత్నగిరిరావును రైతు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. చెరుకు అత్యధికంగా ఉత్పత్తి చేసినందుకు గాను ఉత్తమ రైతుగా ప్రభుత్వం నుండి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వేమూరి రత్నగిరి రావు, అట్లూరి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు మల్లుపెద్ది బోసు కొర్రపాటి ముఖర్జీ, డొక్కు శ్రీనివాసరావు, మాలంపాటి కోటేశ్వరరావు, బండి రామకష్ణ, నక్క శ్రీను, జనార్ధన్ రావు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, సీనియర్ నాయకులు నంద్యాల ప్రభు పాల్గొన్నారు.

బసవపున్నయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సిపిఎం నగర కమిటీ సభ్యులు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ కార్యదర్శి డొక్కు బసవ పున్నయ్య (61) మంగళవారం మృతి చెందారు.ఆయన గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడు తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బసవ పున్నయ్య మచిలీపట్నం పట్టణ పార్టీ సభ్యులుగా, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్య దర్శిగా పట్టణ పౌర సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా సేవలు అందించారు. ఆయన మతి పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందన్నారు. ఆయన పార్థివ దేహాన్ని సిపిఎం పార్టీ కష్ణా జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రవి, సిహెచ్ రాజేష్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీఐటీయూ మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ జయరావు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎండి యూనస్, ఐద్వా పట్టణ అధ్యక్ష

కార్యదర్శి కే సుజాత సిహెచ్. విజయలక్ష్మి, బూర. భవాని, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టి.చంద్ర పాల్ ,బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆత్కూరు ఏడుకొండలు, ఎస్ రంగనాథ్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ బెనర్జీ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

బుద్ధ ప్రసాద్ పేరు ఎత్తే అర్హత సింహాద్రికి లేదు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేరు ఎత్తే అర్హత ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు లేదని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిలో రమేష్ బాబు నోటికి ఏది వస్తే అది మాట్లాడడం, అవాకులు చవాకులు పేలడం అవాస్తవాలు మాట్లాడడం సరికాదని మండిపడ్డారు ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడిన వైనం ఆయన స్నేహితుడు పత్రికా ప్రకటనపై తీవ్రంగా తీయబట్టారు. టిడిపి బస్సు యాత్రలో పాల్గొన్న దేవినేని ఉమా మహేశ్వరరావు మండలి బుద్ధ ప్రసాద్ గురించి ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించారు. గాంధీయవాది బుద్ధ ప్రసాద్ దివిసీమ గాంధీ కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు అంటే ఏమిటో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అవనిగడ్డ ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీహరి హత్య కేసు సిబిఐ వారికి అప్పగించాలని ముఖ్యమంత్రి బిజెపికి ఎమ్మెల్యే లెటర్ రాయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన శ్రీహరి హత్య గురించి చెప్పుకుం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

టారన్నారు. ఎమ్మెల్యే ఇంటికి కూతవేటు దూరంలో జరిగిన హత్య నేటి వరకు తేల్చకపోవడం పోలీసు ప్రభుత్వ ఎమ్మెల్యే వైఫల్యానికి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా రైతాంగ సమస్యలపై మీ స్నేహితుడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. శ్రీకాకుళంలో బీసీలకు చెందిన భూముల్లో ఇష్టాను రీతిన మట్టి తవ్వకాలు మీ కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, మండలి రామ్మోహనరావు, బర్మా శ్రీనివాసరావు, ఎలవర్తి చిన్న, చెన్ను గాంధీ, మెగావత్ గోపి, తడు గంగాధర్, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది కలసి పెనమలూరు ఎమ్మెల్యే గొలుసు పార్థసారథి, వైయస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ప్రకాష్ రావులకు మంగళవారం పోరంకిలోని ద్వారకా తిరుమల కళ్యాణ మండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.జనాభా పెరుగుతున్న దృష్ట్యా కార్మికులపై పనిభారం పడకుండా కొత్తగా కార్మికులను నియమించాలని, అలాగే 60 సంవత్సరాలు దాటిన కార్మిక కుటుంబాలలో నుంచి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు ఇవ్వాల్సిన ఇతర బెనిఫిట్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి 60 సంవత్సరాలు దాటిన కుటుంబాల్లోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్న డిమాండ్‌ను కలెక్టర్‌తో మాట్లాడి కచ్చితంగావారికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండలం ఉపాధ్యక్షులు ఎస్కే మస్తాన్వలి, సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి నర్సయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై సరళ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మధిర ఏడుకొండలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి సొప్పవరపురత్న కారుణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దుర్గారావు, వెంకటరెడ్డి. బుజ్జులు, పద్మ పాల్గొన్నారు

'జగనన్న అమ్మఒడి' వేడుకలు

ప్రజాశక్తి కోడూరు : కోడూరు శివారు స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి టీవీఎం రామదాసు అధ్యక్షతన జగనన్న అమ్మఒడి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా కోడూరు మండల వ్యాప్తంగా అమ్మ ఒడి పథకం ద్వారా 3,347 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.5,02,05,000 జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ, పాఠశాల హెచ్ఎం ఆలా వెంకటరమణ, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులకు వేలంపాట

ప్రజాశక్తి కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మూడు మంచినీటి చెరువులకు సంబంధించి బహిరంగ వేలం పాటలను మంగళవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈవోపీఆర్డీ రాజనాల నాగరేవతి సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. మూడు చెరువులకు సంబం ధించి వేలం పాటల ద్వారా రెండు లక్షల అరవై మూడు వేల రూపాయల ఆదాయం పంచాయతీకి లభించిందని గ్రామపంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. రామరాజు చెరువు రూ.1,50,000 నరసింహ పురం చెరువు రూ.35,500 ఐబి పేట. చెరువు రూ.77,500 బహిరంగ వేలం పాటలో దక్కించుకున్నారని ఆయన తెలిపారు.ఎంపీటీసీ సభ్యులు బడే హేమగంగాధర్ రావు వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్‌తో పాటు వేలంపాటదారులు పాల్గొన్నారు.

కెనడాలో మృతి చెందిన బందరు విద్యార్థికి అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి -మచిలీపట్నం అర్బన్ : విదేశాలలో చదువు కోసం కెనడా వెళ్ళిన స్థానిక చింతకుంటపాలెం చెందిన పోలుకొండ లెనిన్ నాగ కుమార్ (24) ఈ నెల 3వ తేదీ కెనడాలో మతి చెందారు. కాగా మృతదేహం సోమవారం రాత్రి పది గంటల సమయంలో స్వగ్రామం బందరు చేరుకుంది. స్థానిక చింతకుంట పాలెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విగతజీవిగా పడివున్న లెనిన్ నాగ కుమార్ చూసుకున్న కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. పోలుకొండ శ్రీనివాస్, మీనా కుమారీ దంపతుల మొదటి కుమారుడు అయిన నాగ కుమార్ 2021లో లేక్ హెడ్ యూనివర్శిటీ యంయస్ చదువు నిమిత్తం కెనడా వెళ్ళాడు. ఈ నెల మూడవ తేదీన కెనడాలో వాటర్ ఫాల్స్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు మతి చెందిన విషయం విధితమే. మంగళవారం ఉదయం 10 గంటలకు కుటుంబ సభ్యులు అంత్యక్రియలలో నిర్వహించారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, వైఎస్ఆర్సిపి కష్ణ, గుంటూరు జిల్లాల యువజన విభాగ అధ్యక్షులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు) కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుమారుని మతదేహాన్ని భారతదేశానికి తరలిండానికి సహాయ, సహకారాలు అందించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి మృతదేహం

కృష్ణా యూనివర్సిటీలో పలు విభాగాల్లో నియామకాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీలో వివిధ పరిపాలన విభాగాలలో కొత్తవారిని నియమించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ పి. బ్రాహ్మచారి, డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెక్షన్ డైరెక్టర్ గా ప్రొఫెసర్ ఎన్. ఉష , ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిగా డాక్టర్ ఎమ్. కోటేశ్వరరావు ,ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ గా ప్రొఫెసర్ ఎమ్‌వి. బసవేశ్వర రావు ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా డాక్టర్ ఆర్. కిరణ్ కుమార్,డాక్టర్ ఎమ్. ఆర్. ఎ. ఆర్. పీజీ కాలేజీ ఆఫ్ స్టడీస్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఎమ్. వి. బసవేశ్వర రావు , నూజివీడు డాక్టర్ ఎమ్. ఆర్. ఎ. ఆర్ పీజీ కాలేజీ ఆఫ్ స్టడీస్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ కో- ఆర్డినేటర్ గా డాక్టర్ పి. రాఘవ రావు ,నూజివీడు డాక్టర్ ఎమ్. ఆర్. ఎ. ఆర్ పీజీ కాలేజీ ఆఫ్ స్టడీస్ అప్లైడ్ మాథమాటిక్స్ డిపార్ట్మెంట్ కో- ఆర్డినేటర్ గా డాక్టర్ కె. వి. శివ పార్వతి ,కష్ణా యూనివర్సిటీ ఎన్. ఎస్. ఎస్. కో -ఆర్డినేటర్ గా డాక్టర్ ఎమ్. శ్రావణి, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ గా డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ గా డాక్టర్ జె. నవీన లావణ్య లత ను యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి ఆదేశాల మేరకు నియమించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్. రామిరెడ్డి తెలిపారు.

మార్కెట్ పరిశీలన

ప్రజాశక్తి-పెడన : స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల కూరగాయల, మత్స్య మాంసాదుల మార్కెట్ నిరుపయోగంగా ఉందని దీనిని వ్యాపారస్తులకు అందుబాటులోకి ఇస్తే బాగుంటుందని స్థానికుల కోరిక మేరకు తమ కౌన్సిల్ సభ్యులు మరియు పరిపాలన సంఘ అధికారులతో కలిసి పరిశీలించామని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు తమ కౌన్సిల్ సభ్యులు ,అధికారులతో కలిసి మార్కెట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ చాలా కాలంగా ఈ మార్కెట్ నిరుపయోగంగా ఉండటంతో వ్యాపారస్తులు చేపల అమ్మకం దారులు, కూరగాయల షాపులు రోడ్ల పక్కనే ఏర్పాటు చేయటం వల్ల అటు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని దీనిని ఉపయోగిస్తే చాలా బాగుంటుందని అన్నారు. అందువల్ల స్థానికంగా ఉన్న వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ను పరిశీలించామన్నారు. వారి కోరిక మేరకు దీన్ని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాజా, ఫ్లోర్ లీడర్ బళ్ళ గంగయ్య, కోమట్ల అనిల్ ,వైసిపి కౌన్సిలర్లు మెట్ల గోపి ప్రసాద్, జయేష్, బాబులాల్ ,పిచ్చుక సతీష్ పాల్గొన్నారు.

ముఠా కూలి పెంచాలని ప్రదర్శన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నేడు పెరిగిన నిత్యావ సర ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల నేపథ్యంలో ముఠా కార్మికుల కూలీ రేట్లు పెంచాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి సాంబశివరావు తదితరులు డిమాండ్ చేశారు. ముఠా కార్మికుల కూలీ రేట్ల కాల పరిమితి సమయం ముగిసిపోయినా వ్యాపార అసోసియేషన్లు పట్టించుకోక పోవటంతో కార్మిక సంఘాలను చర్చలకు పిలవాలని కోరుతూ మంగళవారం ముఠా కార్మికులు వన్‌టౌన్‌లోని సామారంగ్ చౌక్ నుండి వివిధ వీధుల గుండా కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి సాంబశివరావు మరియు ముఠా కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ సందరర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయవాడ నగరంలో ముఠా పనిచేస్తున్న ముఠా కార్మికులకు గత కూలి పెంపుదల ఒప్పంద కాలం గడిచి రెండు నెలలు దాటిందని, ఈ విషయాన్ని తెలియజేస్తూ వ్యాపార అసోసియేషన్లకు కూలి రేట్లు పెంచాలని ముఠా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ లేఖ పంపించినట్లు తెలిపారు.

పుణ్యశీలపై టిడిపి మహిళల ధ్వజం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు మద్దతు పలికిన పుణ్యశీల ఖబడ్దార్ అంటూ తెలుగుదేశం పశ్చిమ నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు సుకాసి సరిత ధ్వజమెత్తారు. మంగళవారం టిడిపి వెస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియాలో టిడిపి మహిళానేతల వ్యక్తిత్వాన్ని అవమానిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియా సభ్యకారంగా ప్రచారం చేయడం వైసిపి దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు. తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఇట్టా భవాని మాట్లాడుతూ సీఎం జగన్,వైసీపీ సోషల్ మీడియా సజ్జల రామకష్ణారెడ్డి కుమారుడు భార్గవరెడ్డి, వైయస్ భారతి రెడ్డిలపై నిరసన వ్యక్తం చేస్తూ చేసిన ప్రదర్శనపై పుణ్యశీల తన నోటికొచ్చినట్టు మాట్లాడటం అనేది సభ్యత సంస్కారం లేని విధంగా ఉందని విమర్శించారు. సమావేశంలో షేక్ నసీమా, శాంతి,కొట్టేటి సరిత,మర్రి అపర్ణ,బండారి జ్యోతి,కోశాల లక్ష్మి,కసింకోట మల్లేశ్వరి, కొచ్చర్ల నిర్మల,లంక బుజ్జి,గౌరీ, వాణి,గొల్ల మౌనిక, పాల్గొన్నారు.

మరుపిళ్ల చిట్టి జీవితం ఆదర్శణీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ స్వతంత్ర సమర యోధులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి జీవితం ఆదర్శ ప్రాయమని సర్ధార్ మరుపిళ్ల చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాల యం అధ్యక్షులు పోతిన బేసికంఠేశ్వరుడు కొనియాడారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే సర్ధార్ చిట్టి 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ధార్ చిట్టి చిత్రపటానికి పూజకార్యక్రమాలు, నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పోతిన బేసు మాట్లాడుతు విజయవాడ నగరాభివృద్ధికి మరుపిళ్ల చిట్టి ఎనలేని సేవలను అందచేశారని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గా బ్యాంక్ మాజీ ఛైర్మన్ కొరగంజి భాను, కాంగ్రెస్ నాయకులు పోతిన అచ్యుతరావు, బైపిళ్ల ముత్యాలరావు, పైలా బాలా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలపై వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని రహదారి భద్రతా కమిటి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్ నుండి మంగవారం కమిటి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రవాణా, పోలీస్, ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ రహదారుల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తరచు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) వద్ద అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు 790 ప్రమాదాలు జరగగా 784 మంది క్షతగాత్రులు కాగా, 187 మంది ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. జరిగిన ప్రమాదాలను విశ్లేషిస్తే జాతీయ రహదారులపై 92, రాష్ట్ర రహదారులపై 36, ఇతర రహదారులపై 59 ప్రమాదాలు జరిగినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు జరుగుతున్నాయన్నారు. కాన్ఫరెన్స్‌లో నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిప్యూటి ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్ యం పురేంద్ర, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, ఆర్‌అండ్‌బి ఎస్ఇ జాన్‌మోషే, పోలీస్ అధికారులు ఉన్నారు.

సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గం

ప్రజాశక్తి - విజయవాడ : చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు అన్నారు. చిరు వ్యాపారులకు గుర్తింపుకార్డులు, లోను సదుపాయం కల్పించాలని కోరుతూ ధర్నా చౌక్‌లోని కళ్యాణ్‌చక్రవర్తి పాత అన్న క్యాంటిన్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు బీసెంట్ రోడ్డులోని చిరు వ్యాపారులతోపాటు నగర వ్యాప్తంగా ఉన్న చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని, లోను సదుపాయం కల్పించాలని, సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, ముద్రాలోను సదుపాయం కల్పించాలని కోరుతూ చిరు వ్యాపారులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ చిరు వ్యాపారుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా వై.సి.పి ప్రభుత్వం చిరు వ్యాపారస్తులందరికీ గుర్తింపు కార్డులు, జగనన్న తోడు పథకం ఇవ్వాలని లేని పక్షంలో వైసీపీ ప్రభుత్వానికి చిరు వ్యాపారస్తులందరూ తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ -యుసిడి అధికారి కె. శకుంతలకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సి.ఐ.టి.యు సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి సుధాకర్, హాకర్స్, తోపుడుబండ్ల యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు, సి,హెచ్ మురళి, కోశాధికారి యక్కలి కష్ణ, గౌరవ అధ్యక్షులు ఎం.సీతారాములు, ఉపాధ్యక్షులు వై. సుబ్బారావు కార్యనిర్వాక కార్యదర్శి బాల బొమ్మ లక్షణ, తూర్పు సిటీ హాకర్ సీనియర్ నగర్ నాయకులు టి. చంద్రశేఖర్ నగర నాయకులు పి.సాంబి రెడ్డి,కె హేమంత్, బెవర శ్రీను, విక్రమ్ రమేష్, ఉల్లి ప్రసాద్, వి. సూరమ్మ, సి.హెచ్ స్రవంతి, గాయత్రి ,బి. గౌరీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం అభినందనీయం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రైస్తవులకు ఇచ్చిన మాట ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిలపెట్టుకున్నారని, పాస్టర్లకు గౌరవ వేతనం వారి ఖాతాలలో జమ అయ్యిందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జెఎసిచైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. నగరంలోనరి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జునను మంగళవారం కలసిన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ సాంకేతిక కారణాల వలన నాలుగు నెలల పాటు నిలిచిన పాస్టర్ల గౌరవ వేతనం మంగళవారం వారి ఖాతాలలో జయ అయ్యిందన్నారు. పాస్టర్లకు ఇచ్చిన మాటను సిఎం నెలపెట్టుకుని క్రైస్తవులకు ప్రీతిపాత్రులయ్యారన్నారు. ఈ విషయంలో సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జునకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దళితుల స్మశానవాటికల సమస్యను కూడా పరిష్కరించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మణిపూర్లో క్రైస్తవులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దహించు అగ్ని మినిస్ట్రీస్ అధ్యక్షులు డాక్టర్ థామస్.వి డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని క్రైస్తవులపై దాడులను ఆపి శాంతి నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దహించు అగ్ని మినిస్ట్రీస్ అధ్యక్షులు థామస్వి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కందుకూరి కళ్యాణ మండపంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవులపై దాడులకు నిరసనగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా చర్చిలను కూల్చటం క్రైస్తవులపై, విశ్వాసులపై దాడులు చేయటం వలన క్రైస్తవులలో అభద్రతా భావం పెరుగుతుందని అన్నారు. మత స్వేచ్ఛ హక్కును నేటి ప్రభుత్వాలు ఉక్కు పాదాలతో అణిచి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో దాడులకు గురైన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా 10 లక్షల విలువ చేసే సహాయాన్ని అందజేస్తున్నట్టు దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు థామస్.వి చెప్పారు. మణిపూర్లో హింస బిజెపి కుట్ర అని ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం అన్నారు. ప్రధానమంత్రి మోడీ ఇవన్నీ చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ రెవరెండ్ దయానంద్ మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో క్రైస్ట్ ఆఫరింగ్, పాష్టర్లు, పెద్ద ఎత్తున 1000 మందికి పైగా పాల్గొనని క్రైస్తవులు శాంతికాముకులని మణిపూర్‌లో హింస కాదు శాంతి కావాలని నినాదించారు.

తారు రోడ్డుకు మోక్షమెప్పుడో..?

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని రోడ్డు అధ్వాన్నంగా మారింది. చిన్న చినుకు పడితే రోడ్డంతా చిత్తడి చిత్తడే. కాంగ్రె స్ ప్రభుత్వంలో వేసిన తారురోడ్డు గత ప్రభుత్వంలో ధ్వంసం అయింది. దీనితో రోడ్డంతా మట్టి రోడ్డుగా మారి రాకపోకలకు ఆటంకం గా మారింది. వర్షం పడితే ఈరోడ్డు వెంట నడిచేందుకు వీలు ఉండదు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరు అయినప్పటికీ పనులు చేయలేదు. అధికారులు పట్టించు కోకపోవడంతో చిన్నచిన్న గుంతలు పెద్దవి అయి వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. నిత్యం వాహనదారులు మండల కేంద్రమైన తిరువూరు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిందే. అద్వాన స్థితిలో ఉన్న ఈరోడ్డున పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఎన్నో పర్యాయాలు ప్రతి పాదనలు పంపిన సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తారు రోడ్డు వేసి తమ కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం అనాసాగరం వద్ద ఆర్టీసీ బస్సు సైకిల్ ను ఢీకొన్న ఘటనలో అనాసాగరం గ్రామానికి చెందిన గరికల రామబిక్షం అనే వ్యక్తి మతి చెందారు. పొలం నుంచి ఇంటికి సైకిల్ పై వస్తుండగా ప్రమాదం మంగళవారం జరిగింది. చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వ తరలింపు అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ యాక్సిడెంట్ కారణం బస్సు డ్రైవర్ ఫోన్ మాట్లాడుకుంటూ నడపడమే గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

25 ఏళ్ల మైలురాయిని దాటిన ఎంకె బిల్డర్స్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రజలకు నాణ్యమైన గృహాలను అందించడంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించడంలో విశేష కృషి చేసిన ఎం.కె. బిల్డర్స్ అండ్ డెవలపర్స్ 25 సంవత్సరాల మైలురాయిని దాటిందని సంస్థ సంస్థ నిర్వాహకులు ఎం.రత్తయ్య అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో మంగళ వారం జరిగిన కార్యక్రమంంలో ఆయన మాట్లాడారు. పాతికేళ్ల క్రితం 1998లో ఇద్దరు దార్శ నిక పారిశ్రామికవేత్తలు మందాడి రత్తయ్య, కాట్రు రామకృష్ణలచే స్థాపించబడిందన్నారు. గత రెండున్నర దశాబ్ధాలుగా ఎంకె బిల్డర్స్ సంస్థ 40కిపైగా ప్రాజెక్టులను విజయ వంతంగా పూర్తి చేసి ఐదువేల కంటే ఎక్కువ కుటుంబాలకు నివాస అవసరాలను తీర్చినట్లు తెలిపారు. ఇవే కాక మరో నాలుగు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.

ఎస్‌వి రంగారావు వర్ధంతి

ప్రజాశక్తి - భవానీపురం : విశ్వవిఖ్యాత సినీనటుడు ఎస్వీ రంగారావుకు భారత ప్రభుత్వం "భారతరత్న" అవార్డు ఇచ్చి గౌరవించాలని ఎస్వీ రంగారావు కాపుసంఘం గౌరవాధ్యక్షులు మైలవరపు దుర్గారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వంగవీటి మోహనరంగా సర్కిల్ వద్ద ఉన్న ఎస్వీ రంగారావు కాపు సంఘం కార్యాలయంలో ఎస్.వి.ఆర్. 49వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుపతి వెంకట రత్తయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 42వ డివిజన్‌లో ఎస్వీ రంగారావు వర్ధంతి జరిగింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.